# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

తెలంగాణ, సంపుటి : 3 సంచిక :348 బుధవారం 09- 10-2024 పేజీలు : 12, వెల : 3 -

PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi


## విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ



యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం

లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి

విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్

ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



ఖమ్మం,అక్టోబర్ 8 తెలంగాణ కెరటం

విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో

మిగతా 2లో

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ


- భారీగగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

వివరాలు 2లో



## సుప్రీం తీర్పుకు విరుద్దంగా నియామకాలు


- ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండా డిఎస్సీ
- సిఎం రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలకు మందకృష్ణ పిలుపు




## తప్పిన ఎగ్జిట్ పోల్ అంచనాలు

- హర్యానాలో హ్యాట్రిక్ విజయం దిశగా బిజెపి
- జులానా నుంచి వినేశ్ ఫోగట్ విజయం
- కాశ్మీర్‌లో ఎన్సీ, కాంగ్రెస్ కూటమి హవా
- ఒమర్ అబ్దుల్లానే తదుపరి సిఎం అన్న ఫరూక్
- 370ని ప్రజలు తిరస్కరించారని ఫరూక్ వ్యాఖ్య

వివరాలు 2లో



## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అద్భుత ఘట్టం

- కన్నుల పండువగా గరుడవాహన సేవ
- తిరుమా వీధుల్లో విహరించిన శ్రీవారు
- భారీగా తరలివచ్చి దర్శించుకున్న భక్తులు




## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

- సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం
- స్క్రాప్ పాలసీ అధ్యనంతో ఇక్కడా అమలు
- ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్ 8తెలంగాణ కెరటం

రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పా టు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో,

- మిగతా 2లో పేజిలో

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,అక్టోబర్ 8 తెలంగాణ కెరటం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమా రు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు

- మిగతా 2లో పేజిలో

తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
బుధవారం 09-10-2024

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

(మొదటి పేజి (తరువాయి)

లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందు బాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు .తెలం గాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశా లల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.

ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతు లతో భవనాల నిర్మాణం జరగ బోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు.

మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉం టుందని జగదీశ్ రెడ్డి అపోహపడు తున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబో తున్నట్లు ఆయన చెప్పారు

. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపిం చారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు.

మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు.
మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ



హైదరాబాద్,అక్టోబర్ 8 హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

## సుప్రీం తీర్పుకు విరుద్ధంగా నియామకాలు

హైదరాబాద్,అక్టోబర్ 8
రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నిరసనలకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభు త్వాన్ని మందకృష్ణ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకు డానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించి, ధర్నా చేయాలని ఆయన పిలుపుని చ్చారు. జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్లేట్ల వరకు ర్యాలీలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలి. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు.రేవంత్ సర్కార్ తమకు నమ్మక ద్రోహం చేసిందని మందకృష్ణ ధ్వజమెత్తారు. మాదిగలకు సీట్లు తగ్గడానికి కూడా రేవంత్ రెడ్డినే కారణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు. అసెంబ్లీలో ప్రకటించిన మాదిరిగా.. రేవంత్ రెడ్డి అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్ బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నా రన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

(మొదటి పేజీ (తరువాయి)

తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబ ర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
భవనాల అ÷-దదెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరక్క కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తప్పిన ఎగ్జిట్ పోల్ అంచనాలు

న్యూఢిల్లీ,అక్టోబర్ 8 హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఉత్కంఠ భరితంగా సాగుతున్న హరియాణా పోరులో భాజపా హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యంలో ఉండగా.. అనూహ్యంగా కమలం పుంజుకుని ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసింది. వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా వెళ్తోంది. అటు జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ – కాంగ్రెస్ కూటమికి ఓటర్లు స్పష్టమైన మెజార్టీ ఇచ్చినట్లే కన్పిస్తోంది.ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని సర్వే సంస్థలు హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అంచనా వేశాయి. ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే మాత్రం హర్యానా ప్రజలు మరోసారి బీజేపీని ఆదరించి నట్లు తెలుస్తోంది. ఎన్నికల వేళ కాంగ్రెస్ చేసిన తప్పిదాలే ఆ పార్టీ మెజార్టీ మార్క్ సాధించక పోవడానికి కారణంగా విశ్లేషిస్తున్నారు. హర్యానా ఎన్నికల్లో అందరినీ దృష్టిని ఆకర్షించిన రెజ్లర్ వినేశ్ ఫోగట్ కాంగ్రెస్ అభ్యర్థిగా జులానా నుంచి పోటీచేసి గెలుపొందారు. హరియాణాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 46 స్థానాలు అవసరం. ప్రస్తుతం ఇక్కడ భాజపా ఆధిక్యం, గెలుపు కలిపి 47 స్థానాల్లో దూసుకెళ్తోంది.

## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

(మొదటి పేజి (తరువాయి)

దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవ త్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

## హర్యానా ప్రజలకు నా సెల్యూట్: ప్రధాని మోదీ



ఢిల్లీ: జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్– కాంగ్రెస్ పార్టీ కూటమి ఘన విజయం సాధిం చింది. మొత్తం 90 సీట్లకు కాంగ్రెస్ కూటమి 49 స్థానాల్లో గెలుపొందింది.బీజేపీ 29 స్థానాల్లో గెలిచి రెండో స్థానంలో నిలిచింది. హర్యానాలో బీజేపీ ఘన విజయం సాధించింది. హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. బీజేపీ మూడో గెలుపు అందించిన సందర్భంగా హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు."భారతీయ జనతా పార్టీకి మరోసారి స్పష్టమైన మెజారిటీని అందించినందుకు హర్యానా ప్రజలకు సెల్యూట్ చేస్తున్నా. ఇది అభివృద్ధి, సుపరిపాలన రాజకీయాల విజయం. హర్యానా ప్రజల ఆశయాలను నెరవేర్చుతాం. జమ్ము–కశ్మీర్‌లో బీజేపీ పనితీరుపై గర్వంగా ఉంది. 'నేషనల్ కాన్ఫరెన్స్'కు అభినందనలు. ఆ పార్టీ ప్రదర్శన మెచ్చుకోదగినది" అని అన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

విజయవాడ,అక్టోబర్ 8 ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గాదేవి మంగళవారం మహాలక్ష్మి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జామునుంచే బారులు దీరారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆరో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తును నిర్వహించారు. నవరాత్రులలో ఏడవ రోజు బుధవారం మూల నక్షత్రం కావడంతో అమ్మవారు సరస్వతి దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారికి బుధవారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రభుత్వం తరపున ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.శరన్నవరాత్రుల్లో అమ్మవారు.. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆ క్రమంలో ఏడో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష సప్తమి రోజు దుర్గమ్మవారు.. సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చదువు, విజ్ఞానం, సంగీతం, కళలకు దేవతగా సరస్వతి దేవిని భక్తితో కొలుస్తారు. ఓం శ్రీసరస్వతీ దేవియే నమ: అనే మంత్రం ఈ రోజు చదువుకోవాలి. ఈ రోజు.. అమ్మవారికి అటుకులు, బెల్లం, శనగపప్పు, కొబ్బరి ప్రసాదంతోపాటు దద్యోజనాన్ని నైవేద్యంగా సమర్పించాలి. ఇక సరస్వతి దేవిని తెలుపు రంగు చీరతో అలంకరిస్తారు. అయితే అమ్మవారి జన్మ నక్షత్రం.. మూలా రోజున అమ్మవారిని దర్శించుకుంటే.. శుభ ఫలితాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అద్భుత ఘట్టం

తిరుమల,అక్టోబర్ 8(ఆర్ఎన్ఎ): తిరుమల గిరులు గోవిందనామ స్మరణతో మార్మోగాయి. గరుడసేవకు తరలివచ్చిన భక్తులు దేవదేవుడిని దర్శించి పులకించి పోయారు. నమో..అంటూ నామస్మరణలు చేశారు. కలియుగ ప్రత్యక్షదైవం, దేవదేవుడు తన ఇష్ట వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడవీధుల్లో విహరించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని చూసి ఆధ్యాత్మిక తన్మయత్వం చెందారు. వేంకట గిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. సాక్షాత్తు వేంకటనాథుడే తన అనుంగు వాహనంపై తమను దీవించేందుకు రావడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఈ సేవలో మూల విరాట్‌ని అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, శ్రీవేంకటేశ్వర సహస్రమాల... తదితర వెలకట్టలేని ఆభరణాలతో ఉత్సవమూర్తిని అలంకరించడం విశేషం. గరుడునిపై మలయప్పస్వామిని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని విశ్వాసం. సౌపర్ణుడు అంటే విశేషమైన రెక్కలు కలవాడు. తన తల్లి వినత దాస్యాన్ని అంతంచేసేందుకు అమృతభాండం తెచ్చిన కార్యశీలి. పక్షుల్లో రాజు వంటివాడు. అందుకే శ్రీమహావిష్ణువు గరుత్మంతుడిని వాహనంగా చేసుకున్నాడు. వైకుంఠంలో ఉన్న క్రీడాద్రిని భువిపై తీసుకువచ్చిన మహాబలవంతుడు. వైష్ణవాలయాల్లో మూలవిరాట్‌కు అభిముఖంగా ముకుళిత హస్తాలతో గరుత్మంతుడు ఉంటాడు.వైకుంఠంలోని క్రీడాద్రిని ఆదివరాహస్వామి ఆజ్ఞ మేరకు గరుత్మంతుడు సువర్ణముఖి నది సమీపంలోకి తీసుకువచ్చి ప్రతిష్ఠించాడు. అందుకనే కలియుగంలో సాక్షాత్తు వైకుంఠం నుంచి తీసుకువచ్చిన నివాసం కనుక శ్రీవేంకటేశ్వరస్వామి ఇక్కడే నివాసం ఏర్పరచుకొని తన భక్తులకు నిరంతరం దయామృతం ప్రసాదిస్తున్నాడు. గరుడవాహన వైభవాన్ని అన్నమయ్య కీర్తించాడు. ఓ గోవిందా! జీను వేసి వున్న బంగారు గరుడినిపై నీవు అధిష్ఠించిన సమయంలో రాక్షసుల గుండెలు భయంతో వణికిపోతాయి.

# బతుకమ్మ వేడుకలను మండల, జిల్లా కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8:

మంగళవారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశమందిరంలో బతుకమ్మ వేడుకలు నిర్వహణపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకలను అధికారికంగా జిల్లాలో నిర్వహించాలని, మండల, జిల్లా కేంద్రాలలో మహిళలను పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చూడాలని, జిల్లా వ్యాప్తంగా ఘనంగా సంప్రదాయ రీతిలో పాటలు పాడుతూ బతుకమ్మ ఆటను ఆడే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

మహిళా సంఘాల సభ్యులను బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములు చేయాలని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. చెరువులు, కుంటలు తదితర నీటి ప్రాంతాలలో గజ ఈత గాళ్లను నియమించాలని సూచించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో శానిటేషన్ పనులు, విద్యుత్ లైట్ లను, షామియానాలు, తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులను బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. శాఖల వారీగా అవేర్నెస్ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డిఎస్పి నాగేశ్వర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావన్న, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాయంత్రం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పండుగ వాతావరణంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహణ కలెక్టర్.

- మహిళలు,ప్రత్యేక స్థానం కల్పించేలా వేడుకలు నిర్వహణ.
- డి ఆర్ డి ఓ,మెప్మా ఆధ్వర్యంలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన.
- యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో రేపు ఉదయం
- 7 గంటలకు 2కె రన్.
- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు.
- 500 మంది మహిళలు హాజరయ్యే అవకాశం.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8:బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నేడు కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వ ర్లు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జెడ్పీ సీఈవోఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,మెప్మా పిడి ఇందిరా,సంబంధిత ఇతర శాఖల అధికారులతో లతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద లైటింగ్, మంచినీటి సౌకర్యం. సౌండ్ సిస్టం బతకమ్మ జరిగే ,అన్ని ప్రాంతాల్లో తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ మెప్మా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణ ఆవరణలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం నుండి రాందాస్ చౌరస్తా వరకు2కేర్ నిర్వహణకుమహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు నీళ్లలోకి దిగకుండా భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ,మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా,నగరం,వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్లు,ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటుచే యాలన్నారు. వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం పోలీస్ యంత్రాంగం తరపున

# గల్ఫ్ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ భరోసా

-జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



తెలంగాణ కెరటం కామారెడ్డిజిల్లా /బీబీపేట్,అక్టోబర్‌బీ08,

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గల్ఫ్ కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా గల్ఫ్ లో మరణించిన బాధిత కుటుంబాలకు రూ 5 లక్షల ఆర్థిక సాయం అందజేసే 216 జీవోను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు అంక న్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ విధమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ప్రజా భవన్ లో “ప్రవాసి ప్రజావాణి” పేరిట పిర్యాదులను స్వీకరించే కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిదన్నారు తెలంగాణ గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు సీట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమన్నారు గల్ఫ్ కార్మిక సమస్యలపై, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ 2023 డిసెంబర్ 7 తర్వాత ఏ కారణం చేతనైనా మరణించిన కార్మికుడి కుటుంబాలకు ఈ పరిహారం వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయడం హర్షణీయమన్నారు.గల్ఫ్ కార్మికుల కుటుంబాల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# రైతులు సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.





తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 8)అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ తుమ్మేన్ పేట గ్రామంలో మంగళవారం పీ ఏ సి ఏస్ ఆఫీస్ బిల్డింగ్ మరియు గోదాములను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు.మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహబూబ్ నగర్ (డిసిసిబి ): అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం తుమ్మనిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, లిమిటెడ్ కొండనాగుల

నూతనంగా నిర్మించిన గోదాములు మరియు పిఏసిఎస్ ఆఫీస్ పునర్నిర్మాణం ను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూరైతులు సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోవాలని,తెలంగాణలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులందరికీ కూడా తాము పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ప్రభుత్వం గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వము ఆయా సహకార సంఘాలలో గోదాముల నిర్మాణం చేపడుతున్నాం అని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రజా పాలనలో రైతు పండించిన ప్రతి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ఈ సీజన్ నుండే వరికి సన్నాళ్లకు 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం ప్రకటించిందని,

త్వరలో కూడా రైతులందరికీ రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు , పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్ ,స్థానిక ప్రజాప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర పవర్ మినిస్ట్రీ డిప్యూటీ సెక్రటరీ

-బెంజమెన్ కరుణాకరన్ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటన



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8: జిల్లాలో జలాశక్తి అభియాన్ క్రింద చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించడానికి కేంద్ర పవర్ మినిస్ట్రీ డిప్యూటీ సెక్రటరీ బెంజమెన్ కరుణాకరన్ జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లాలో జలశక్తి కార్యక్రమం క్రింద వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు వివరించారు. గ్రామీణాభివృద్ధి, గ్రౌండ్ వాటర్, అటవీ, నీటి పారుదల, వ్యవసాయం, ఉద్యానవనం శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆయా శాఖాధికారులు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఆచార్య శ్రీకృష్ణ పవార్, అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ అధికారిని నిఖిత, జడ్పీ సిఈఒ చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యాన అధికారిని జ్యోతి, గ్రౌండ్ వాటర్ అధికారి సతీష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం.

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




తెలంగాణ కెరటం అచ్చంపేట, (అక్టోబర్ 8):అచ్చంపేట నియోజక వర్గంలో ప్రజల సౌకర్యార్థం కోసం అచ్చంపేట నుంచి లింగాల వరకు నర్సాయిపల్లి, మాడాపూర్, మీదుగా ఆర్టీసీ బస్సును మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని సకాలానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్’ ప్రారంభం



తెలంగాణ కెరటం, జగి త్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : కోరుట్ల మున్సిపల్ కార్యా లయ ఆవరణలో ంగా ఏర్పాటు చేసిన ‘ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్’ ను మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కమీషనర్ బట్టు తిరుపతి, మెప్మా ఏవో శ్రీనివాస్ లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ జిల్లాలోనే మొదటి క్యాంటీన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు ఆదేపు మధు, ప్రజ ప్రతినిధులు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చినా దుర్గ మాత

## భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి కుంకుమార్చన చేసినా మహిళ భక్తులు

తెలంగాణ కెరటం అక్టోబర్ 08 దర్మపురి నియ్నెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామంలో శ్రీ దుర్గ మాత శరనునవరాత్రోత్సవాలు ఉత్సవ కమిటి అద్యక్షులు తుదిగేని తిరుపతి కమిటి సభ్యులు పూజారి దీపక్ శర్మ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా శ్రీ దుర్గ మాత శరనునవరాత్రోత్సవాలలో భాగంగా 6 రోజు శ్రీ మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చినా దుర్గ భవానికి మహిళ భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో పూజలు జరిపి కుంకుమార్చన జరిపారు అనంతరం భక్తులు అమ్మ వారికి నైవేద్యంగా 51 రకాలుగా పిండివంటలతో నైవేద్యం సమర్పించారు ఈ సందర్బంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారి ఆటపాటలతో భక్తి పారవశంతో ఆడిపాడారు మండపం మ్నొత్తం జై భవాని నినాదం తో మార్మోగింది ఈ కార్యక్రమంకు అథితులుగా తాజమాజీ ఎంపిటీసి పోడేటి సత్తీష్ గౌడ్ తాజమాజీ ఉపసర్పంచ్ పాదం లక్ష్మీ వెల్గటూర్ గ్రామ భవాణి దీక్ష స్వాములు వెల్గటూర్ దుర్గమాత మండప పూజారి లు హాజరైనారు అనంతరం దుర్గమాత ఉత్సవ కమిటి అద్వర్యంలో అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో లంవంగం రాజేందర్ లవంగం తిరుపతి భవాణి ఆరె వెంకటేష్ భవాణి భలాష్టి విష్ణు భవాణి లంవంగం రాజేందర్ భవాణి చింతల కొమురయ్య( సింగర్) పాకాల ప్రశాంత్ లవంగం రాజేష్ భక్తులు మహిళ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు







## రక్తపింజరను అడవిలో వదిలిన స్నేక్ క్యాచర్.





తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 8):అచ్చంపేట పట్టణంలోని ఓ ఇంట్లోకి రక్తపింజర రావడంతో అట్టి విషయాన్ని ఇంటి యజమానులు అటవీశాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు సూచన మేరకు అమ్రాబాద్ ఎంపీడీవో కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ ప్రకృతి జంతు సంరక్షకులు అయిన సుమన్ క్యాచర్ హుటాహుటిన ఆ ఇంటికి చేరుకుని రక్తపింజరను సురక్షితంగా పట్టుకొని ఆటవిశాఖ అధికారుల సమక్షంలో అడవిలో వదిలిపెట్టాడు. దీంతో ఇంటి యజమానులు అందరూ పిలుచుకున్నారు.

## మానవత్వం చాటుకున్న లింగాల ఎస్ జగన్ మోహన్.



మెట్రో న్యూస్ అచ్చంపేట (అక్టోబర్ 8):
అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం రామాజీ పల్లి పరిధిలో అచ్చంపేట నుండి బైక్ పై వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి రక్తపు మడుగులో ఉండడం చూసి లింగాల నుంచి అచ్చంపేటకు వస్తున్న ఎస్సై జగన్మోహన్ తక్షణమే స్పందించి అంబులెన్స్ కు కాల్ చేసి తమ హెూమ్ గార్డ్ హుస్సేన్ అంబులెన్స్ ఎక్కించి గాయపడ్డ వ్యక్తిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైక్ పై నుండి పడి రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని చూసి స్పందించిన ఎస్సై జగన్మోహన్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర జూనియర్ సివిల్ కోర్టు ఏజిపిగా 'గోనె రాజేష్ ఖన్నా'



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గోనె రాజేష్ ఖన్నాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిసింట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోరుట్ల పట్టణానికి చెందిన రాజేష్ కన్నా 2008 లో న్యాయవాద వృత్తిలో ప్రవేశించి, పలు సివిల్, క్రిమినల్ కేసులు వాదించారు. మూడు సంవత్సరాలు గవర్నమెంట్ తరపున పలు సివిల్ కేసులు వాదించారు. తన నియమాకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, లీగల్ ఇంచార్జ్ కస్తూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ నగర్ డెవలఎమెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బోనాలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్ హనుమాన్ నగర్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు.
మహిళలు భక్తి శ్రద్ధలతో మంగళ హరతులతో నృత్యాలు, కోలాటాలతో స్థానిక అభయ హస్త హనుమాన్ నగర్ నుండి చావిడి భూమాత నుండి ముత్యాల పోశమ్మ (మార్కండేయ మందిరం) వరకు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ నగర్ మాతలు అమ్మ వారికి బోనాలు సమర్పించారు.


## స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్ లో నిర్వహిస్తున్న 'ఆరెల్లి కిషోర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్' ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఎంబేరి సత్యనారాయణ, తెడ్డు విజయ్, అల్లాడి శ్రీనివాస్, తునికి సాయి, అయిండ్ల గణేష్, నేతి శ్రీనివాస్, రాజ్ కిషన్, జాగిలం భాస్కర్, మేదరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం (2005) జిల్లా అధ్యక్షుడిగా కుశనపెల్లి రాజేందర్




SAMACHARA HAKKU RAKSHANA CHATTAM (2005)
APPOINTMENT LETTER
| | |
|---|---|
| Profession | BUSINESS |
| Current Activity | JOURNALIST |

సమాచార హక్కు చట్టం యొక్క విధివిధానాలు గ్రామ స్థాయి వరకు చేరి ప్రతి ఒక్కరు అవినీతిపై పోరాడే విధంగా అవగాహన కల్పించడమే సమాచార హక్కు రక్షణ చట్టం ప్రథమ లక్ష్యం.
సూచన : జీవిత కాల సభ్యత్వ రుసుం : 600 రూ॥లు
Applicant Signature
K. KAMALAKAR
State Vice President - Telangana
Issuing Authority
Recruitment Incharge 7702359266

తెలంగాణ కెరటం అక్టోబర్ 08 దర్మపురి నియ్నెజక వర్గం ప్రథినిది సమాచార హక్కు రక్షణ చట్టం -2005 జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె గ్రామానికి చెందినా కుశనపెల్లి రాజేందర్ ను నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగర్ల కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు నియమకపు పత్రాన్ని ఆయన రాజేందర్ కు అందజేశారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో జరిగే అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెలికి తీస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాడలన్నారు. విద్యార్థి, ప్రజా ఉద్యమాల్లో అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన కుశనపెల్లి రాజేందర్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం నేటి నుండే అమలులోకి వస్తుందన్నారు

## సద్దుల బతుకమ్మ సంబరాల పై అదికారుల సమవేశం నిర్వహించినా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్





తెలంగాణ కెరటం అక్టోబర్ 08 దర్మపురి నియ్నెజక వర్గం ప్రథినిది జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం రాజారాం పల్లె లోని స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్లో దర్మపురి నియోజకవర్గ స్థాయి అధికారులు తో బతుకమ్మ (సద్దులబతుకమ్మ) సంబరాలపైన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అథితులుగా ప్రభుత్వ విప్ దర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఆర్ డి ఓ మదుసుదన్ గౌడ్ మరియు మండల స్థాయి ఏమర్వోలు,ఎంపీడీవోలు, పంచాయితీ సెక్రటరీలతో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ పైన తగు సూచనలు చేశారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలోనిర్వహించుకో వాలని,బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ,మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,బతుకమ్మ ఘాట్ల వద్ద లైటింగ్,మంచినీటి సదుపాయం,టెయిలెట్లు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ జిల్లాలో 246 మంది వీఆర్ఏలు... జీవో ఉన్న నియామకాలు సున్నా...?




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8:
మెదక్ జిల్లాలో 246 మంది వీఆర్ఏలు ఉండగా కారుణ్య నియామకాల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. 61 ఏళ్లు దాటిన వీఆర్ఏలు తమ వారసులను నియమించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా మా పిల్లలకు పోస్టు ఇస్తారో లేదో అని కొంతమంది వీఆర్ఏలు ఇప్పటికే మంచం పట్టారు. మరికొంతమంది అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం నియామకాలు చేపట్టాల్సి ఉన్న అధికారులు ఇప్పటివరకు నియమించలేదని ఆందోళన చెందుతున్నారు.

# అచ్చంపేట పట్టణం లో మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 8):
అచ్చంపేట పట్టణంలో గల మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత మల్లేష్ ,వైస్ చైర్మన్ వాసనూరు వెంకటయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు , మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాకంబరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (అక్టోబర్ 8)
దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీరాంనగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద ఆరవ రోజు శాఖంబరి దేవి రూపంలోభక్తులకు దర్శనమిచ్చారు. కాలనీ వాసులు నాయకులు కోట శోభ యాదగిరి దంపతులు  పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలు, కోలాటాలు, ఆడారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం నగర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోట యాదగిరి, బిల్లకంటి శేఖర్, మొల్గర బాలరాజ్, దత్తం యాదయ్య, బొడ్డు వెంకటేష్, కిషోర్, వికాస్, సోను పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లో అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి  ఉత్సవాలు






తెలంగాణ కెరటం అక్టోబర్ 08  జవహర్ నగర్ కాప్రా
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం
జవహర్  నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అంబేద్కర్ నగర్ కాలనీ లో అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి, దేవి నవరాత్రి ఉత్సవం లో భాగంలో ఈరోజు హోమగుండం లో ఆ మహా గణనాథుడిని ఆహ్వానించి  మరియు లక్ష్మీదేవి హోమం  ప్రారంభించడం జరిగింది హోమం  నిర్వహించిన భవాని సాములందరూ జగతిని ఏలే జగన్మాతను వేడుకున్నారు,  అంబేద్కర్ నగర్ కాలనీ వాసులను  ఆ అమ్మవారి కృపా కటాక్షాలు మాపై  ఎల్లవేళలా  ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో  వర్ధిల్లాలని  అమ్మవారిని వేడుకున్నారు, అంబేద్కర్ నగర్ నవరాత్రి ఉత్సవ కమిటీ మెంబర్స్, అబ్బగోని రాజు కుమార్,  పుల్లూరి అనిల్ కుమార్, బంటు రాజేష్, కిరణ్ కుమార్,  నాగరాజు, నరేష్, ప్రసాద్, నరేందర్, శ్రీకాంత్, శివరాం, సందీప్, హేమంత్, గణేష్, రాజేష్, కార్తీక్,  మాత భవానులు, లావణ్య,  సోనీ, స్వీటీ,  జీవిత, అరుణ, రక్షిత,  రెహానా, పెద్ద సంఖ్యలో భక్తులు  కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి పౌర హక్కుల  యోధుడు.

## మరణమే లేని మహా మనిషి బాలగోపాల్.నేడు 15వ వర్ధంతి.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8:భౌతికంగా ఆయన మన మధ్య లేడు. ప్రజల కనీస హక్కుల సాధనకై పోరాడిన  ప్రొఫెసర్ కే బాలగోపాల్ ఆశయాలు సజీవంగా మన మధ్యనే ఉన్నాయి. రైతు కూలీలు విద్యార్థులు కార్మిక సంఘాలు రాజ్యాంగబద్ధమైన హక్కుల పోరాటాల్లో పాల్గొనడమే ఈ దేశంలో నేరమైంది. ప్రజల పౌర హక్కులు కాలరాయబడిన వేల తన ఉక్కు పిడికిలెత్తి రాజ్య హింస సాగదని గుండెలెదురొడ్డి పోరాడిన యోధుడు డా. కే బాలగోపాల్. తన జీవిత కాలాన్ని పీడిత ప్రజలను చైతన్యపర్చడానికే వెచ్చించాడు. వేలాది వేదికల మీద ప్రసంగాలు చేసి పౌరులను ప్రజలను మేల్కొల్పాడు. తెలంగాణ గ్రామాల్లో భూస్వాముల వెట్టి చాకిరికి వ్యతిరేకంగా రైతు కూలీలు ఉద్యమించారు. వారిపై పాశవికమైన రాజ్య హింసను ప్రభుత్వాలు అమలు చేశాయి. పోలీసుల పదఘట్టణ బూటకపు ఎన్కౌంటర్లతో పల్లెలన్నీ రక్తసిక్తమయ్యాయి. తెలంగాణ ప్రజలకు బాలగోపాల్ అండగా నిలిచాడు. చట్టబద్ధమైన అనేక హక్కుల పోరాటాలు చేశాడు. రాజ్యాంగబద్ధమైన మానవ హక్కుల కమిషన్ ను ప్రజల వద్దకు నడిపించాడు. న్యాయవ్యవస్థల తలుపు తట్టి న్యాయాన్ని డిమాండ్ చేశారు. దేశప్రజలు భిన్నమైన భావాలు వ్యక్తం చేయవచ్చని, వాక్ సభా స్వాతంత్రాలు స్వేచ్ఛ రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిందని విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేశాడు. బాలగోపాల్ ప్రసంగాలతో ప్రజలు పౌరులుగా చైతన్యవంతులయ్యారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పొందగలిగారు. ప్రజాస్వామ్య వ్యతిరేకులు పోలీస్ మూకలు సృష్టించిన నల్లదండు ఆయనపై భౌతిక దాడులకు పాల్పడింది . కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురి చేసింది. అనేక మంది పౌర హక్కుల నాయకులను హత్య చేశారు. పోరాడే ప్రజలకు అండగా నిలిచిన బాలగోపాలను భౌతికంగా అంతమొందించడానికి రాజ్యం అనేక ప్రయత్నాలు చేసింది . తన ప్రాణాలను సైతం లెక్కచేయక  పౌర హక్కులు మానవహక్కుల ఉద్యమాలే ఊపిరిగా  మన బాలగోపాల్ సార్ జీవించాడు.  పేద ప్రజలను ప్రేమించాడు. ఆయన జీవిత యథార్థ గాదంతా ఎంతో కొనియాడ తగింది.పీడిత ప్రజలకు ఆదర్శవంతమైనది.
జోహార్లు జోహార్లు హక్కులనేతకు జోహార్లు.

# దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు









దుబ్బాక:అక్టోబర్08,(తెలంగాణ కెరటం)
సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. నిత్యం విధుల్లో నిమగ్నమైన ఉద్యోగులు బతు కమ్మ పండుగను పురస్కరించు కొని, మంగళవారం రోజున ఆసుపత్రి ఆవరణలో బతుకమ్మ పాటలు పడుతూ ఆటలు ఆడారు.ఆసుపత్రి సూపర్డెన్ డాక్టర్ హేమరాజ్ సింగ్. ఆదేశా నుసరం సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకవ ్మలను పేర్చారు. అనంతరం బతుక మ్మలను ఆసుపత్రి ఆవరణలో పెట్టి బతుకమ్మ పాటలు పడుతూ ఆటలు ఆడారు.బతుకమ్మ ఆటలతో ఆసుపత్రి ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. విధుల్లో అంకితభావంతో పనిచేయడంతో పాటు ఆటవిడుపుగా అందరూ కలిసి బతుకమ్మ సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగను ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించుకోవడం పట్ల మహిళా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్" స్రవంతి, డాక్టర్" సాయిశ్రీ,నర్సింగ్ సూపరడెంట్ బెర్ణమ్మ,శాంత కుమారి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని కొనుగోళ్లు పకడ్బందిగా నిర్వహించాలి.

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8:వానాకాలం  2024%-%25 సీజన్ వరి ధాన్యం సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లలో ఎ గాలాంటి అవకతవకలకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ిజిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం (ఖరీఫ్) %- 2024-%25 సీజన్ వరి ధాన్యం (సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమ్యూనిటీ కో%-%ఆర్డినేటర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు  మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్స్,ఐకెపి,మార్కెటింగ్, శాఖల ద్వారా 463 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (160 ) కొనుగోలు కేంద్రాలు, ఫ్యాక్స్ ద్వారా (284), డిఎం సివిల్ సప్లై (07) %ఖీూా-%(12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు 93 ఏర్పాటు చేయగా, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 370 ఏర్పాటు చేశామన్నారు రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ బోనస్ 48 గంటల్లో (రెండు రోజుల్లో) రైతుల అకౌంట్ లలోకి జమ అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్ లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు.ఈ రిజిస్టర్ లలో రైతు పేరు, ఫోన్ నంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి కేంద్రానికి దొడ్డు రకానికి ఒ%చీ%(ఇ %-% కోర్సు) 1, 2, 3, 4...అని, సన్న రకానికి ఒ%చీ(ూ -% సన్నాలు) 1, 2, 3, 4..అని ఇలా కోడ్ ను కేటాయించామన్నారు.ఈ కోడ్ ను ప్రతి ధాన్యం బస్తాలపై ఉండాలని, దీనిని ప్రతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని, దొడ్డు రకానికి పచ్చ దారం, సన్న రకానికి ఎర్ర దారం ఉండాలని, ఏఈఓలు ప్రతి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలన్నారు.ఈ రెండు రకాల ధాన్యం తరలింపుకు వేరు వేరుగా రవాణా సౌకర్యం కల్పించాలని, ధాన్యం తేమ శాతం 17గా ఉండాలని, వానల పట్ల అప్రమత్తంగా ఉంటూ రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. సన్న బియ్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని,ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ. 500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్ లు,చెక్ పోస్టులు, టోకెన్ ల జారీ, వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్ లు,తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ అవగాహన కార్యక్రమంలో  సివిల్ సప్లై అధికారులు ,,డి ఎం సివిల్ సప్లై హరికష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఓ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వ్యవసాయాధికారులదే కీలక పాత్ర

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.







తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, వరి ధాన్యం కొనుగోళ్లలో వ్యవసాయ శాఖ అధికారులే కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చి విక్రయించేలా ఏఈఓ లు రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఎవోలు, ఏఈఓ లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. క్లస్టర్ల వారీగా కొనుగోలు కేంద్రాల పరిధి లో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం అమ్మకానికి వస్తుందనే సమాచారాన్ని ఏఈఓ లు నమోదు చేసుకుని ఉంచుకోవా లన్నారు. ప్రభుత్వం సూచించిన సన్న రకం ధాన్యాన్ని ఏఈఓ లు నిర్ధారించి రైతులకు టోకన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో సన్న రకానికి బదులు దొడ్డు రకం ధాన్య%శీ% కొనుగోలు జరగ ్కుండా పర్యవేక్షించాన్నారు. గతేడాది కొనుగోళ్లలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు టోకన్లు ఇవ్వాలని, వర్షానికి ధాన్యం తడిసిపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోనే జిల్లాను ముందు వరుసలో ఉంచాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై డి ఎం దేవదాస్, సహాయ వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు నూతన విధానంలో ధరఖాస్తులు చేసుకోవాలి

–జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, నారాయణ పేటజిల్లాలోని షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థినీ-విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వం చెల్లించే ఉపకార వేతనాలకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని,డెమో అథెంటికేషన్,బయోమెట్రిక్ అథెంటికేషన్,రిజిస్ట్రేషన్ దశలు ఉంటాయన్నారు.మొదటి దశలోఈ పాస్ వెబ్సైట్లో నూతన/రెన్యువల్ రిజిస్ట్రేషన్లో భాగంగా ఆధార్ కార్డ్ నంబర్ సమర్పించి, ఎస్సెస్సి వివరాలతో సరిచేసుకోవాలన్నారు.రెండో దశలో బయోమెట్రిక్ అథెంటికేషన్చేయాలని ,ఒకవేళ వివరాలు సరిపోకపోతే విద్యార్థి తో ఉన్న రికార్డ్ ఆధారంగా మీసేవ కేంద్రాల్లో అప్డేట్ చేయాలన్నారు. మూడోదశలోగతం లోమాదిరిగాఉపకారవేతనాలవివరాలనునింపి,దరఖాస్తులుసమర్పించాలన్నారు.పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలోసంప్రదించాలని ఆయన కోరారు.ఈ-పాస్ వెబ్సైట్ లో దరఖాస్తు ఇలాచేసుకోండి రాష్ట్ర ప్రభుత్వంఎస్సివిద్యార్థినీ-విద్యార్థులకోసం ఈ-పాస్ వెబ్సైట్లో దరఖాస్తును అందుబాటులోకి తీసుకొచ్చింది.2024-25సం.లో కొత్తగా చేరిన,అప్పటికే విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు దరఖాస్తుచేయాలి.మొదటి దశలో డెమోగ్రాఫిక్ మ్యాచింగ్,రెండోదశలోబయోమెట్రిక్అథెంటికేషన్ఉంటుంది.మూడోదశలో దరఖాస్తు పూర్తి చేయాలి.డే స్కాలర్స్ కాలేజీ అనుబంధ హాస్టళ్ళ విద్యార్థులు సైతం ఇదేతరహాలో పూర్తిచేయాలన్నారు డెమో గ్రాఫిక్ అథెంటికేషన్,కోసం విద్యార్థి ఆధార్ లోని పేరు, పదో తరగతి ధృవీకరణ పత్రం లోపేరు సరిపోవాలి. టెన్త్ క్లాస్ హాల్ టికెట్ నంబర్ ,పుట్టిన తేదీ,ఉత్తీర్ణత సాధించినఏడాది, రెగ్యులర్/ప్రైవేట్ వివరాలు నమోదు చేయాలి.విద్యార్థి పేరు ,తండ్రి పేరు, పుట్టిన తేది కనిపిస్తాయి,స్టూడెంట్ జెండర్ ,కులం ,ఉపకులం ఆధార్ నంబర్ మొబైల్ నంబర్ చదువుతున్న యూనివర్సిటీ /బోర్డ్,కళాశాల పేరు ,ఊరు నమోదు చేసి సబ్మిట్ చేయాలి అనతరం డెమో గ్రాఫిక్ ధృవీకరణ ఫెయిల్ ఐతే దాని ప్రకారం ఆధార్ లో మార్పులు చేసి ధృవీకరించుకున్నాకదరఖాస్తు నంబర్ వస్తుంది.తర్వాత రెండో దశకు ఆ వివరాలతో మీ సేవ కేంద్రానికి వెళ్లి బయో మెట్రిక్ పూర్తైన తర్వాత విద్యార్థి వివరాలు నమోదు చేస్తేనేదరఖాస్తు పూర్తవుతుంది దీన్ని పరిశీలన కోసం కళాశాలలో ఇవ్వాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతిఒక ప్రకటనలో తెలిపారు

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆగం రెడ్డి
- చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మంజె మల్లేశం



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 08:
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఐనపుర్ గ్రామానికి చెందిన మేరుగు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేర్యాల పట్టణానికి చెందిన,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వీరన్నపేట గ్రామానికి చెందిన మంజె మల్లేశం నియమితులయ్యారు. టి పిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి నియామకపు ఉత్తర్వుల పత్రాలను జారీ చేశారు. మంగళవారం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతులమిదుగా శ్రీనివాస్ గౌడ్,ఆగం రెడ్డి, మల్లేశం లు నియమకపత్రాలను అందుకున్నారు.
నియమకంపై పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం తో మరింత బాధ్యత పెరిగిందని వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న వారిని గుర్తించి నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచనతో,అహర్నిశలుగా ఎల్ల వేళలా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.
బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి , తమ నియమకానికి సహకరించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆగం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- సౌకర్యాలు కల్పించడంలో తాసిల్దార్ విఫలం,
- ఇబ్బందులకు గురైన లబ్ధిదారులు,
- అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, లబ్ధిదారుల పథకాల పత్రాలను పంపిణీ కార్యక్రమాల్లో మక్తల్ మండలానికి సంబంధించిన అధికారులందరూ ఉండాలని, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఉచిత విద్యుత్ పథకాల్లో లబ్ధి పొందిన వారి వివరాలు కోసం సంబంధిత అధికారులపై ఆరా తీయగా వాళ్ళు రాలేదని తాసిల్దార్ చెప్పడంతో ఇకముందు జరిగే ప్రతి సమావేశంలో మండలానికి సంబంధించిన అధికారులు అందరూ తప్పకుండా హాజరు కావాలని రాని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మక్తల్ మండలంలో దాదాపు తొమ్మిది వేల మంది రైతులకు 8వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని.మక్తల్ మండలంలో 163 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు చెక్కులను మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మక్తల్ మున్సిపాలిటీలో 2545 మంది మా లక్ష్మి పథకం కింద ఎంపికైన వారికి దృవపత్రాలను అందజేశారు. ధ్రువపత్రం కలిగిన వారికందరికీ ఐదువందల రూపాయల కె సబ్సిడీ సిలిండర్ అందుతుందని ఆయన అన్నారు, పథకాల లబ్ధిదారుల ఎంపికలో పార్టీల కతీతంగా ఉంటుందని ఆయన అన్నారు, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అప్పుడే అభివృద్ధికి సాధ్యమని గ్రామంలో మౌలిక సదుపాయాలపై పార్టీల కతీతంగా నాయకులు దృష్టి పెట్టాలని. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని ప్రతిపక్ష పార్టీ వాళ్లు చెప్పే మాటలను రైతులు నమ్మరాదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు, ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి. కావాలి తాయప్ప. గణేష్ కుమార్ ,వెంకటేష్ . విష్ణు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక:అక్టోబర్08,(తెలంగాణ కెరటం)
సిద్ధిపేట జిల్లా అక్బర్పేట్ భూంపల్లి మండలం చౌదర్పల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ కుమ్మరెంకు కుమార్ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ మంగళవారం రోజున వారి నివాసం లో కుమార్ ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చౌదర్ పల్లి గ్రామ అధ్యక్షులు రాజు,మాజీ సర్పంచ్ కొత్త రామానుజన్,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, మహేందర్ గౌడ్, వెంకటరెడ్డి,బోరు పోచయ్య,కుమ్మరి శ్రీనివాస్,నగేష్, దుబ్బరాజమ్,అంజయ్య, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు.

రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8: మెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది బతుకమ్మ ఆట ఆడారు. ఆటపాటలతో బతుకమ్మను చెరువులో వేశారు.

## బీసీ లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 08 :సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండలం, గురువన్నపేట గ్రామానికి చెందిన బీసీ కురుమ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనపై దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం, సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసిన సంబంధిత కార్యక్రమ మీడియా కవరేజ్ ను మంగళవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఒక ఓసి కులానికి చెందిన వ్యక్తి బీసీలను ఉద్దేశించి, “అడుక్కునేవారు దానం చేసే వారిని విమర్శిస్తారా ఇదెక్కడి రాజకీయం రా బాబు” అని అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్ కురుమ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## జగిత్యాల బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : కోరుట్ల పట్టణంలో మంగళ వారం జగిత్యాల బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నూ తన సభ్యత్వ నమోదు కార్యక్ర ్మం నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ హాజరయ్యారు. రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఉరుమల్ల చరణ్, కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, తుకారాం గౌడ్, దోనికేల నవీన్, తునికి భాస్కర్, వల్లోజి నగేష్, ఏల్లలా నారాయణరెడ్డి, గుద్దేటి రాజేందర్, మల్లేశం, ఓం ప్రకాష్, మల్లేష్ రెడ్డి, శ్యామ్, బిజెపి నాయకులు సమావేశమై జిల్లాలోని సభ్యత్వ నమోదుపై చర్చించినారు. అనంతరం వేములవాడ రోడ్డు నంది చౌరస్తా నుండి ఇంటింటికి తిరుగుతూ నూతన సభ్యత్వ నమోదు చేయించారు. ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరి మోడీగారి నాయకత్వానికి అండగా నిలవాలన్నారు.

# డిజిటల్ సర్వే వివరాలు తప్పులు లేకుండా డేటా ఎంట్రీ నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శన.
- ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ.
- నిషిత పరిశీలన.
- కొన్ని కుటుంబాల డేటా ఎంట్రీ. స్వయంగా నమోదు చేసిన జిల్లా కలెక్టర్.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి అక్టోబర్ 8: మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి డిజిటల్ ఫ్యామిలీ కార్డు డేటా ఎంట్రీ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని స్వయంగా కొన్ని కుటుంబాల సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేసారు . ఫ్యామిలి డిజిటల్ కార్డు డేటా ఎంట్రీ నమోదు విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి , నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాసులు, కౌడిపల్లి తహసిల్దార్ ఆంజనేయులు ,శివంపేట్ ఎంపీడీవో శివంపేట్ నాగేశ్వరరావు,మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# మద్దూర్ లో కాంగ్రెస్ నాయకుల విలేకరుల సమావేశం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (అక్టోబర్ 8)కొడంగల్ నియోజకవర్గంలో రేపు బి అర్ ఎస్ నాయకులు తలపెట్టిన మహా పాదయాత్రకు నిరసనగా మద్దూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి ఖండించడం జరిగింది.కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని పోలేపల్లి వద్ద ఫార్మా ఇండస్ట్రీ వస్తుంది,అందువలన అక్కడ పొల్యూషన్, తదితర సమస్యలు వస్తాయి పోలేపల్లి ప్రజలు ఎవ్వరు కూడా భూములు ఇవ్వవద్దు అని బి అర్ ఎస్ నాయకులు అట్టి ప్రాంత ప్రజలకు అబద్దాపు మాటలు చెప్పి పబ్బం గడుపుతున్నరాని అన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి కొడంగల్ ను రాష్టంలోనే నెంబర్ 1 గా చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు,కొడంగల్ ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులుగా చూసే మన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎప్పుడు కొడంగల్ ప్రజలకు హాని చేసే నిర్ణయాలు తీసుకొరు అని అన్నారు.యువకులు విద్యావంతులు,మేధావులు ప్రజలు
అన్ని విషయాలు ఆలోచించి బి ఆర్ ఎస్ నాయకులు చెప్పే అబద్దాలను వినకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్న బి ఆర్ ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, విద్యావంతులు, నిరుద్యోగ యువత, మేధావులు,ప్రజలు అందరూ రేపు ఉదయం 06:00 గంటలకు కోస్గి మండలం, పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం వద్దకు వచ్చి కొడంగల్ అభివృద్ధికి కంకణ బద్దులైన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలబడి, కొడంగల్ అభివృద్ధికి సహకరించడానికి ప్రజలు అధిక్య సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చెర్మెన్ ముద్ది బీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు మహీందర్ రెడ్డి, అడ్వకేట్ మల్లికార్జున్, మండల ఉపాధ్యక్షులు హుస్సేన్, మాజీ ఎంపీపీ సంజువ్, అశోక్,జిల్లా జనరల్ సెక్రెటరీ జంగం బాబు,జనార్ధన్,మాధవరెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని వికలాంగులకు అక్టోబర్ మాసమునకు సంబంధించి సదరంక్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (అక్టోబర్ 08)తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు అక్టోబర్ 10న శారీరక అంగవైకల్యం గల (ఓ హెచ్) 60 మందికి,14 న బుద్ధి మాంద్యం గల (ఎం ఆర్%డ% ఎం ఐ) 50మందికి,24 న శారీరక అంగవైకల్యం గల (ఓ హెచ్) 60 మందికి, 28 న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్ %డ% ఎం ఐ) 50 మందికి, 30 న వినికిడి లోపం గల (హెచ్ ఐ) 60 మందికి క్యాంపులు నిర్వహించి పరీక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అదేవిధంగా వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందుబి అక్టోబర్ 10 న శారీరక అంగవైకల్యం గల (ఓ హెచ్) 60 మందికి ,18న చూపులేని (%ు×%) 50 మందికి,24 న బుద్ధి మాంద్యం గల (ఎంఆర్%డ% ఎం ఐ) 50 మందికి,29 న శారీరక అంగవైకల్యం గల (ఓహెచ్) 60మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇదివరకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారితో సహా 500 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారుబి.

# మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేసిన డాక్టర్ అనురాధ





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినా 6 గ్యారెంటీల పథకంలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో ఎం కె ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి పదర,అమ్రాబాద్, మండలం మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి 6 గ్యారంటీ లలో ప్రతి ఒక్కటి ప్రభుత్వం అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని. ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తున్నాం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు రైతులకు రుణమాఫీ వంటి అనేక హామీలను కూడా అమలు చేస్తున్నదని ఈ యొక్క కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి పదార ,అమ్రాబాద్, మండలములు ఎంపీడీవోలు, ఏపీఎంలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



తెలంగాణ కెరటం, అక్టోబర్ 08, మందమర్రి దసరా పండుగ పురస్కరించుకొని ఊరు మందమర్రి లో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, సేవా సంఘం అధ్యక్షుడు పెద్ది రాజన్న, ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నాయకుడు పాలమకుల బీంసెన్ ల సమక్షం లో 10 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని అందరిలాగే పేదలు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఊరు మందమర్రి లో సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా సరే దాతలు సంఘం ఆధ్వర్యంలో వస్తు రూపంలో పేదవారికి డొనేట్ చేయవచ్చని వారు తెలుపారు.

## కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలకు అనుమతి.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):న్యాయ శాఖ సిబ్బంది నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ వారి వినతిని మన్నించి కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు జరుపుకొ నుటకు అనుమతి లభించినందున న్యాయమూర్తులకు మరియు న్యాయశాఖ సిబ్బందికి హార్దిక శుభాభినందనలు తెలుపుకొంటూ, మంగళవారం సాయంత్రం 4.00 గంటల నుండి కోర్టుల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వి.యస్.యస్. మిథున్ తేజ, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న గుంటి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నె శ్రీహరి, న్యాయ వాదులు యన్. నిరంజన్, యం.డి. నజిరుద్దిన్, పానుగంటి బాలస్వామి, ఫిరంగి గోవిందు, డి. మనోహర్, నాగరాజు, యస్. రాజేష్, మహిళా న్యాయవాదులు రామ లక్ష్మమ్మ, యస్. నళిని, యం. రేణుక, న్యాయ స్థానం సిబ్బంది అందరూ హాజరయ్యారు. హాజరైన న్యాయవాదులు కోర్టు సిబ్బందితో కలిసి న్యాయ మూర్తులు బతుకమ్మ ఆట పాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి కోర్టు కానిస్టేబుల్స్ హాజరయ్యారు.

## ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కోరుట్ల మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లింలు ఆరాధించే మహ్మద్ ప్రవక్తపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయని, అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మైనార్టీ నాయకుడు అన్వర్ సిద్ధికి, నయీమ్ లు పేర్కొన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణ మైనార్టీ నాయకుల ఆద్వర్యంలో ముస్లింల యువకులతో కలిసి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. మహ్మద్ ప్రవక్త పై అవమానకర, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ ఘజియా బాద్ ప్రాంతానికి చెందిన దాస్న మందిర పూజారి యాతి నర్సింహ ఆనంద్ స్వామి, చోట నర్సంగానందన్ అనిల్ యాదవ్, రణసింగనందన్ గిరిజ మహారాజ్, నిరుభయానంద్ జీ, రామ్ స్వరూపనంద్ జీ లను కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్ లో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా చట్టం తీసుకొనిరవలన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ఉండాలన్నారు. దేశ ప్రజాస్వామ్యన్నీ కాపాడాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరారు. దేశంలో కొందరు రాజకీయ ప్రయోజనాల కోసమో, తమ వ్యక్తిగత గుర్తింపు కోసమో ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల ఐకమత్యాన్ని విడదీయలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. భారత దేశం లౌకిక దేశమని తమ మతాన్ని ప్రేమించాలి, ఇతరుల మతాన్ని గౌరవించడం ఇక్కడి సంప్రదాయం అన్నారు. దేశంలో కొందరు చీడ పురుగులు తయారై దేశ గౌరవాన్ని మంటగలుపు తున్నారని పేర్కొన్నారు. అనంతరం అనుచిత వాక్యాలు చేసిన వారిపై పై కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ముక్రం బైగ్, చాంద్, మసూద్, సలాఉద్దీన్, సుజాయిత్ అలీ, రఫీ, అతీక్, జవీద్, ఇలాయస్ అహ్మద్, మైనార్టీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ట్యాంకుల శుభ్రతను పాటించని అధికారులు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి అక్టోబర్ 08:
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయకుండా వదిలి వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం అధికారులు అనేకమార్లు సమావేశాలు నిర్వహిస్తూ రెండు నెలలకు ఒకసారి ట్యాంకులను శుభ్రపరిచి మిషన్ భగీరథ వాటర్ ను విడుదల చేయాలని చెప్తున్నప్పటికీ ఇక్కడి అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేయడంతో ప్రజలు మండిపడుతున్నారు ఒక సంవత్సరము నుంచి ట్యాంకులను శుభ్రపరచకపోవడం వల్ల ట్యాంకుల్లో దోమలు చేరి రోగాల బారిన పడే పరిస్థితి నెల కొని ఉంది సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి నీరు విడుదల చేయాలని గ్రామ ప్రజలు మెంటే భూమయ్య, కోతి పౌలు, సురేష్,గోనెపల్లి నర్సయ్య, గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## శివసాయి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 08 :
బెజ్జంకి మండల కేంద్రంలో శ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శివసాయి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగాల లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి, బొనగం రాజేశం గౌడ్, బొనగం లక్ష్మీనారాయణ, బొల్లం శ్రీధర్ (పెద్దన్న), మిత్ర మండలి సభ్యులు బండి రమేష్ యాదవ్, బొనగం శంకర్, వడ్డేపల్లి ప్రసాద్, బొనగం రమేష్ గౌడ్, బొనగం ఆంజనేయులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు

### గల్ఫ్ జీవో 216 ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
### రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా దేశ చరిత్రలోనే ప్రథమం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 08 : గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా.బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావు (సిఎస్ఆర్)లకు అందజేశారు. గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృత ధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా చెన్నమనేని శ్రీనివాస్ రావు (సిఎస్ఆర్) మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని చెన్నమనెని శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 07 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృత ధన సహాయం కోసం దరఖాస్తు చేరుకోవాలని కోరారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు, గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన చెన్నమనేని శ్రీనివాస్ రావు కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి - ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం.రఘునందన్ రావు, జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా.ఎస్.హరీష్, ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్, ఇ.చిట్టిబాబు, రూపలను





మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు కొమురవెల్లి పోలీసుల దాడి

- పోలీసుల అదుపులో ఐదు మంది వ్యక్తులు కేసు నమోదు
- పరారీలో ఆరుగురు వ్యక్తులు
- సంఘటన స్థలంలో 60,270 రూపాయలు మరియు 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి
కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపోచమ్మ గ్రామ శివారులోని జగ్గన్నగారి శంకర్ గౌడ్ షెడ్డు లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 6 మంది వ్యక్తులు పారిపోయినారు, మిగతా 05 మంది అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 60,270/- వేల రూపాయలు, 06మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారులి,
కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.
పేకాట ఆడిన వారి వివరాలు
1 వైరం రాజు, గుండ్లపల్లి
2 వేముల కృష్ణ, వీరారెడ్డిపల్లి
3 గంగాదేవి వెంకటేష్, గంగసాని పల్లి
4 గుగులోత్ వెంకటేష్, మల్కాపూర్
5 మహ్మద్ నిజామ్, కాశిరెడ్డిపల్లి
పరారీలో ఉన్న వారి వివరాలు
6 మండల స్వామి, భవనందాపూర్
7 నక్కల నాగరాజు, యాదగిరిగుట్ట
8 మునిగడప భాను, మునిగడప
9 వెంకట్ రెడ్డి
10 మాచిరెడ్డి నర్మారెడ్డి, నరసన్నపేట
11 వెంకటేశం, భువనగిరి
ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ప్రజాశాంతికి భంగం కలిగించి ప్రవర్తించే వారిపై ఉపేక్షించేది లేదు

- సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దాబాలలో తనిఖీలు నిర్వహించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్
- టౌన్ న్యూసెన్స్ ఆక్ట్ కింద 9 మందిపై ఈ పెట్టి కేసులు నమోదు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి
దాబాలలో కొంతమంది వ్యక్తులు కలిసి న్యూసెన్స్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీలు నిర్వహించి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా న్యూసెన్స్ చేస్తున్నారని తొమ్మిది మందిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూదాబాల యజమానులు నిర్వాహకులు దాబాలలో మద్యం సేవించడానికి అనుమతించిన మరియు అక్రమంగా మద్యం అమ్మడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై ఎవరిని కూడా ఉపేక్షించమని తెలిపారు. దాబాల యజమానులు మరియు నిర్వాహకులు చట్ట పరిధిలో ప్రజాశాంతికి భంగం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి
బెజ్జంకి గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రత్యేక అధికారి ఎంపీడీఓ కె ప్రవీణ్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పంచాయితీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, కారోబార్ బోనగిరి లక్ష్మణ్, నాయకులు రంగోని రాజు, బండిపెల్లి శ్రీనివాస్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్భంగా స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి రానున్న సీఎం.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):
ఈనెల 12వ తేదీన దసరా పండగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికిరానున్న సందర్భంగాగ్రామంలో జరుగుతున్న వివిధ రకాల భవనాలను ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పనులు గురించి సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మరియు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ మరియు సీఎం సోదరుడు కొండల్ రెడ్డి లతో కలసి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.. గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న అభివృద్ధి పనులకు పురోగతిపై జిల్లా అధికారులతో చర్చించారు.
త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో వంగూరు మండల నాయకులు, స్థానిక కొండారెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8:నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు,ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి.అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలి.డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాల స్వీకరణ,గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఒ,రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు .వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీం నగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ29.3.2025 న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదు పై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు , పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1,2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1,2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట భద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in% అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల , ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు , అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్ గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానా లకు ఓటరు జాబితా రూపొందించే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటిం చాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి

**-సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని విడివిడిగా సంచుల్లో నింపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8: మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాక్స్ సి.ఈ. ఒ. లు, ఐ.కే. పి. సెంటర్ ఇన్చార్జి లు, వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లకు ధాన్యం కొనుగోళ్ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యం ను పరిశీలించి సన్న రకం, దొడ్డు రకం లను విడివిడిగా నింపాలని తెలిపారు. ప్రతీ సంచిపై సెంటర్ కోడ్, జిల్లా కోడ్ వేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, గన్నీ బ్యాగ్స్ తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రంలో టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు. కొనుగోలు చేశాక ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని అన్నారు. ప్రతీ సంచీపై యూనిక్ నెంబర్ వేయడం జరుగుతుందన్నారు. ఏదైనా వేరైటీ సమస్య ఏర్పడినపుడు సంబంధిత వ్యవసాయ అధికారులను అడగాలని తెలిపారు. ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సెంటర్ లలో నిల్వ చేయరాదని అన్నారు. రైతుల నుండి అవసరమైన ధృవీకరణ పత్రాల జీరాక్స్ కాపీలను తీసుకోవాలని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ళ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా, విజయవంతంగా కొనుగోళ్ళ చేయాలని తెలిపారు. అంతకు ముందు ధాన్యం తేమ శాతం, ధాన్యం పరిశీలన వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసా ద్, సహాయ పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళలకు బతుకమ్మ గొప్ప పండుగ అని, మహిళల ఐక్యతకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8: మంగళవారం రోజున ఐ.డి.ఒ.సి. లో జనహిత వారి సౌజన్యంతో తెలంగాణ జె.ఎ.సి. ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ, మహిళా ఉద్యోగుల కోసం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. బతుకమ్మ వేడుకలు, దసరా పండుగ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం టి జి ఓ, టి జి యన్ ఓ లకు అభినందనీయమన్నారు. పలు శాఖల మహిళా ఉద్యోగినులు పాల్గొనడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ లో సంప్రదాయంగా బతుకమ్మ పండుగలను మహిళలు నిర్వహించు కుంటారని తెలిపారు. మొదటి మూడు ఉత్తమ బతుకమ్మ లకు బహుమతులను కలెక్టర్ ప్రదానం చేసారు. మొదటి బహుమతి ఐసీడీఎస్ శాఖకు అందించారు.
ఈ కార్యక్రమంలో తంగో అధ్యక్షులు ఎన్.వెంకట్ రెడ్డి, టి జి ఓ అధ్యక్షులు డా. ఆర్. దేవేందర్, సెక్రటరీ సాయి రెడ్డి, టీఎన్జీవో నాయకులు సంతోష్, శివకుమార్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలు.. హర్యానా, జమ్మూలో ఓడిన ప్రముఖులు వీరే

ఎన్నికల ఫలితాలు.. హర్యానా, జమ్మూలో ఓడిన ప్రముఖులు వీరే



జమ్ముకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆధ్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. రెండు రాష్ట్రాల్లోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవ్వడంతో..పార్టీలు కంగుతున్నాయి. హర్యానా పోరులో బీజేపీ ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది.90 స్థానాలకు గానూ 48 చోట్ల విజయ కేతనం ఎగురవేసి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.. ఇక హర్యానా ఫలితాలు హస్తానికి తీవ్ర నిరాశపరిచాయి. ఈసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పక్కా అంటూ ధీమా మీదున్న కాంగ్రెస్ కేవలం 37 స్థానాలకే పరిమితమైంది.

అటు జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ – కాంగ్రెస్ కూటమికి ఓటర్లు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. మెజార్టీ ఫిగర్‌ను దాటి 49 స్థానాలను గెలుచుకుంది. దీంతో ఎన్సీ నేత ఓమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్ సీఎంగా అవతరించనున్నారు. బీజేపీ 29 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే రెండు రాష్ట్రాల్లోనూ పలువురు ప్రముఖ నేతలకు ఫలితాలు షాక్ ఇచ్చాయి. పార్టీ చీఫ్‌లు, మాజీ సీఎంలు ఓటమిని చవిచూశారు.. వారిలో

హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్ భాన్
హర్యానా కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాన్ హూడల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరాజయం పాలయ్యారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన భాన్.. బీజేపీ అభ్యర్థి హరీందర్ సింగ్ చేతిలో 2,500 ఓట్ల తేడాతో ఓడిపోయారు, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో హూడల్ సీటును గెలుచుకున్న ఆయనతే 2019 ఎన్నికల్లో బీజేపీకి చెందిన జగదీష్ నాయర్ చేతిలో ఓడిపోయారు. ఇక 2022 నుంచి హర్యానా కాంగ్రెస్ చీఫ్‌గా పనిచేస్తున్నారు.


## సంపాదకీయం

# కాశ్మీర్ ఫలితాలు బిజెపికి దెబ్బ !

కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించాల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్దీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా, ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు.. వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు

# తెలంగాణలో బలపడడమే లక్ష్యం

## రేవంత్‌పై విమర్శలకు బిజెపి పదును






హైదరాబాద్,అక్టోబర్ 8: తెలంగాణలో బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది. అదేపనిగా అధికార కాంగ్రెస్‌ను విమర్శలుచేసే ప్రయత్నాలకు పదను పెడుతోంది. ప్రధాని మోడీ సహా నేతలంతా కాంగ్రెస్‌పై పడ్డారు. కేంద్రంలో తామిచ్చిన హామీలను అమలు చేయలేని వారు తెలంగాణలో మాత్రం అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. తమకో నీతి...తెలంగాణకో నీతి అన్న చందంగా బిజెపి నేతల తీరు ఉంది. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను వెంటనే ఆగం చేయాలన్న ఆతురత కనిపిస్తోంది. పది నెలలకే తెలంగాణ ఆగమయ్యిందన్న భావనలో బిజెపి ఉంది. పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసి అలసిపోయారు. ఒక్కటంలే ఒక్క అవినీతిచర్యలపై చర్య తీసుకోలేదు. బిజెపి సెల్ఫ్‌గోల్ కారణంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు పరిస్థితులు సహకరించాయి. అయినా వారు రాజకీయ పరిస్థితులను గుర్తించడం లేదు. కోటి ఉద్యోగాల హామిని బిజెపి ఎప్పుడో మరిచి పోయింది. విభజన హామీలను తుంగలో తొక్కింది. ఇవన్నీ ఎవరు ప్రశ్నించాలి. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఏ విధంగా సాయం వచ్చో ఆలోచించరు. ఎలా నిధులు తీసుకుని రావచ్చో పట్టించుకోరు. విలీన మండలాలపై మాట్లాడరు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడివడ్డ ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి అధికారంలోకి వచ్చింది. అక్కడ కేవలం టిడిపి, జనసేన కారణంగా బిజెపి కొంత నిలదొక్కుకో గలిగింది. జగన్ పాలన కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. అరచాక పాలనతో విసిగి పోయిన ప్రజలు ఈ కూటమికి పట్టం కట్టారు. ఇందులో బిజెపి చేసిన ప్రయత్నం ఏమీ లేదు. ఇదంతా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి కృషిగానే గుర్తించాలి. అయితే ఇదంతా తమ ఘనతగా బిజెపి నేతలు భావిస్తున్నారు. అందుకే తెలంగాణలోనూ ఎలాగైన గంటకొట్టాలన్న ఆత్రుతలో ఉన్నారు. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. గతంలో కూడా ఆయనను పొమ్మనలేక పొగపెట్టడంతో బఎన్‌డిఎ కూటమి నుంచి బయటకు వచ్చారు. దీంతో జగన్‌కు పరోక్షంగా బిజెపి మద్దతు ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ అవినీతిపై బాకాలూదిన బిజెపి నేతలు ఒక్క కేసులోనూ తేల్చలేకపోతున్నారు. ఇకపోతే లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే బిజెపి దేశవ్యాప్తంగా దానిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసింది . పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారాహి డిక్లరేషన్ ప్రకారం దేశవ్యాప్తంగా సనాతన ధర్మ పరిషత్ ఏర్పడితే .. తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఇది చేయడానికి కేంద్రం ముందుకు వస్తుందా అన్నది ముఖ్యం. దీనికి చంద్రబాబు అంగీకరిస్తారా అన్నది మరీ ముఖ్యం. అందుకే ఇప్పుడు ఎపిని వదిలి తెలంగాణపై పడ్డారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని గోలపెడుతున్నారు. వ్యవసాయ చట్టాలతో వందాలాదిమందిని పొట్టన పెట్టుకుని, వెనక్కి తగ్గని మోడీ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడంలోనే రాజకీయం ఉంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఢిల్లీ, బీహార్, బెంగాల్, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లో ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కనుక మంచి ఫలితాలు సాధిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఢోకా ఉండదు. అప్పుడు వారు అనుకున్నట్లుగా జమిలి ఎన్నికల జమానా కూడా రాగలదు. అయితే ఈ రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మంచి ఫలి తాలు సాధించగలదా అనేది అనుమానమే. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల్లో బిజెపికి మిశ్రమ ఫలితాలు వచ్చాయి. అయినా తన ప్రయత్నాలు మరింత పక్కాగా అమలు చేసే క్రమంలో దక్షిణాదిలో విజయం సాధించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని చీకాకు పెట్టాలని చూస్తోంది. రుణమాఫీ జరగలేదని, ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని వాదిస్తోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ స్వయంకృతా పరాధం కారణంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగిందనడంలో సందేహం లేదు. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను మాటుమాయం చేసే ఆత్రుతలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడ్డాయి. ఇదే అవకాశంగా ఇప్పుడు బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది. దక్షిణాదిలో బలం పెంచుకోవాలని అనుకుంటున్న బిజెపి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవద్దన్న సంకల్పంలో ఉంది. అందుకు తెలంగాణలో తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# ఏయూ ర్యాగింగ్‌లో టీడీపీ నేతల కుమారులు?

ఢిల్లీ: ఏపీలో కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి. చంద్రబాబు పాలనలో ఏయూ వర్సిటీలో మళ్లీ ర్యాగింగ్ రక్కసి పురుడు పోసుకుంది..అక్కడ దారుణం జరుగుతున్నా ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. టీడీపీ నాయకుల సుపుత్రులు కూడా ఉన్నట్టు తెలుస్తోందన్నారు.ఎంపీ విజయసాయి రెడ్డి ట్విట్టర్ వేదికగా..'ఆంధ్ర యూనివర్శిటీలో కొంతకాలంగా లేని ర్యాగింగ్ రక్కసి మళ్లీ పురుడు పోసుకుని విద్యార్థినిలు నేరుగా మీడియా ముందుకి రావడంతో బట్టబయలు అయ్యింది. హాస్టల్ రూమ్స్‌లో అసభ్యకరంగా డ్యాన్సులు చేయాలంటూ ఫస్టియర్ విద్యార్థినులపై దురుసుగా ప్రవర్తిస్తూ కొంతమంది సీనియర్లు ఇబ్బంది పెట్టి వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో కూడా పెట్టారు.దీనిపై స్పందించిన కాలేజీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. మాకు డ్యాన్స్ రాదని చెబితే.. అబ్బాయిల దగ్గరకు వెళ్లి నేర్చుకుని రమ్మని సీనియర్లు ఇబ్బంది పెట్టారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా 10 మంది విద్యార్థినులను 15 రోజుల పాటు సస్పెండ్ చేసింది. బాధిత విద్యార్థినిల తల్లిదండ్రుల మనోవేదన అర్థం చేసుకోండి. టీడీపీ నాయకుల సుపుత్రులు కూడా దీనిలో ఉన్నట్టుగా తెలుస్తుంది. టీడీపీ ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రశ్నించారు.




# విజయనగరం ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

- పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్- జిల్లా ఖ్యాతిని విస్తరించేలా చేస్తామని ప్రకటనపరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- జిల్లా ఖ్యాతిని విస్తరించేలా చేస్తామని ప్రకటన

విజయనగరం,అక్టోబర్ 8(ఆర్ఎన్ఎ): విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మన వైభవాన్ని దశదిశలా చాటేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి మంత్రి శ్రీనివాస్ ఉత్సవ వేదికలను మంగళవారం పరిశీలించారు. ముందుగా విజ్జీ స్టేడియంను సందర్శించారు. నూతనంగా నిర్మితమైన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను పరిశీలించి, ప్రారంభానికి సిద్దం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం కోసం 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కేటింగ్ ట్రాక్‌ను, వాలీబాల్ కోర్టును, పోటీలు నిర్వహించే క్రీడామైదానాన్ని, క్రికెట్ స్టేడియంను పరిశీలించారు. ఫ్లడ్ లైట్లు, నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేడియం నుంచి స్కేటింగ్ ట్రాక్‌కు మెట్లు నిర్మించాలని సూచించారు. కోట వెనుకభాగంలో జరుగుతున్న సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. అక్కడ లేజర్‌షో ద్వారా విజయనగరం చరిత్రను వివరించనున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఆ ప్రాంతాన్ని అందంగా, అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. అనంతరం మాన్సాస్ గ్రౌండ్‌లోని సరస్ డ్వాక్రా ఎగ్జిబిషన్ ఏర్పాట్లను పరిశీలించారు. పుష్పప్రదర్శన స్టాల్, సాంస్కఅతిక కార్యక్రమాల వేదికలను సందర్శించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది రాకుండా అక్కడ స్థలాన్ని చదునుచేసి, సిద్దం చేయాలని మంత్రి సూచించారు. ఈనెల 10వ తేదీన ప్రారంభం కానున్న అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్) పోస్టర్లను, పాంప్లేట్లను ఈ సందర్భంగా మంత్రి ఆవిష్కరించారు. విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా, గత వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్తరాంధ్రస్థాయి క్రీడాపోటీలను విజ్జీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడా సౌకర్యాలతోపాటు, క్రీడాకారులకు వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. మైదానానికి చేరుకొనేందుకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను త్వరలో క్రీడామంత్రి చేత ప్రారంభింపజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. దాదాపు 95 శాతం నిర్మాణం పూర్తయిన ఈ ఇండోర్ స్టేడియంను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో ప్రారంభించలేకపోయిందని విమర్శించారు. జిల్లాల ఏర్పాటైన క్రీడా పాఠశాలను కడప తరలించుకుపోయినా, అప్పటి నాయకులు ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకు, క్రీడా పాఠశాలను జిల్లాకు తిరిగి రప్పిచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్దులు, యువత క్రీడా స్పూర్తిని అలవర్చుకోవాలని మంత్రి కోరారు.అంతర్జాతీయ ప్రమాణాలతో



విజ్జీ స్టేడియంను తీర్చిదిద్ది, పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎంఎల్ఏ అదితి గజపతిరాజు చెప్పారు. 1985లో విజ్జీ స్టేడియంను ప్రారంభించారని, అప్పట్లోనే ఎంతో దూర దృష్టితో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు పిపిపి విధానంలో ఈ స్టేడియంను అభివృద్ది చేసేందుకు సంకల్పించారని తెలిపారు. యువత తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొనేందుకు, పోలీస్, ఆర్మీ, రిక్రూట్‌మెంట్లకు సిద్దం అయ్యేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదం చేస్తోందని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఏపిడి సావిత్రి, జిల్లా క్రీడాభివఅద్ది అధికారి వెంకటేశ్వర్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఐవిపిరాజు, ఇతర అధికారులు, కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







# 100 కోట్ల స్పామ్ కాల్స్‌కు చెక్

భారత్‌లో తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన యాంటీ స్పామ్ టెక్నాలజీ (ఏఎస్‌టీ) సంచలనం సృష్టిస్తోందని టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ తెలిపింది. ఏఎస్‌టీ వినియోగంలోకి వచ్చిన మొదటి 10 రోజుల్లో దేశవ్యాప్తంగా కంపెనీ 100 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి కస్టమర్లను హెచ్చరించింది.

స్పామ్ కాల్, ఎస్ఎంఎస్‌ను విశ్లేషించి కస్టమర్‌ను అప్రమత్తం చేయడం ఈ టెక్నాలజీ ప్రత్యేకత. 2 మిల్లీ సెకన్లలో ఈ సొల్యూషన్ 150 కోట్ల సందేశాలను, 250 కోట్ల కాల్స్‌ను ప్రాసెస్ చేస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 12.2 కోట్ల స్పామ్ కాల్స్, 23 లక్షల స్పామ్ సందేశాలను గుర్తించినట్టు ఎయిర్‌టెల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ సర్కిల్ సీఈవో శివన్ భార్గవ తెలిపారు. కంపెనీ వినియోగిస్తున్న సాంకేతిక వల్ల స్పామ్ కాల్స్ 97 శాతం, స్పామ్ ఎస్ఎంఎస్‌లు 99.5 శాతం తగ్గాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 20 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్టు పేర్కొన్నారు. ఏఎస్‌టీ కచ్చితత్వం 97 శాతం ఉందన్నారు. కారణం చెప్పకుండా ఐపీవో ఉపసంహరణ స్పామ్ కాల్స్ సంఖ్య పరంగా భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని శివన్ భార్గవ వెల్లడించారు. 'ప్రపంచవ్యాప్తంగా స్పామ్ కాల్స్ కారణంగా ఏడాదిలో 3 బిలియన్ డాలర్ల(రూ.25 వేలకోట్లు) విలువైన బ్యాంకు మోసాలు నమోదయ్యాయి. 2024 ఏప్రిల్–జులై మధ్య భారత్‌లో రూ.1,720 కోట్ల విలువైన మోసాలు జరిగాయి.

సైబర్ మోసాలపై నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో (ఎన్‌సీఆర్‌పీ) రోజూ సుమారు 7,000 ఫిర్యాదులు నమోదవుతున్నాయి. దేశంలో 60 శాతం మంది మొబైల్ యూజర్లకు రోజులో కనీసం మూడు స్పామ్ కాల్స్ వస్తున్నాయి. 87 శాతం మంది అవాంఛిత ఎస్ఎంఎస్‌లు అందుకుంటున్నారు. స్పామ్ ముప్పునకు పరిష్కారం కోసం ఏడాదిగా శ్రమించి ఏఎస్‌టీని సొంతంగా అభివృద్ధి చేశాం. 100 మందికిపైగా డేటా సైంటిస్టులు నిమగ్నమయ్యారు' అని వివరించారు.

# ఎట్టకేలకు కొండ దిగిన వెండి..
# ఊరటనిచ్చిన పసిడి



దేశంలో బంగారం ధరలు ఈరోజు (అక్టోబర్ 8) ఎలాంటి పెరుగుదల లేకుండా నిలకడగా కొనసాగి కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. కాగా నిన్నటి రోజున పసిడి ధరలు కొంత మేర క్షీణించాయి.
ఈరోజు మరింత తగ్గుదల లేకపోయినప్పటికీ స్థిరంగా కొనసాగడం ఊరటగా చెప్పుకోవచ్చు.తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్ , విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర ఈరోజు రూ.71,000 వద్ద, అలాగే 24 క్యారెట్ల బంగారం రూ. 77,450 వద్ద ఉన్నాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాలలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.
మరోవైపు చెన్నైలో మాత్రం 18 క్యారెట్ల పసిడి రేట్లలో తగ్గుదల నమోదైంది. ఈ బంగారం 10 గ్రాముల ధర రూ.550 తగ్గి రూ.58,150 వద్దకు దిగొచ్చింది. 22, 24 క్యారెట్ల బంగారం ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేకుండా రూ.71,100 వద్ద, రూ.77,450 దగ్గర ఉన్నాయి. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి రూ.71,150, 24 క్యారెట్ల బంగారం రూ.77,600 వద్ద ఉన్నాయి.'పెన్షన్ ఆగిపోతుంది'.. బురిడీకొట్టిస్తున్న కొత్త స్కామ్‌దిగొచ్చిన వెండిదేశంలో ఎట్టకేలకు వెండి ధరలు కొండ దిగాయి. మూడు రోజుల క్రితం కేజీకి రూ.2000 పెరిగిన వెండి తర్వాత తగ్గుముఖం పట్టలేదు. ఈరోజు మాత్రం రూ.1000 తగ్గింది. దీంతో హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.1,02,000 వద్దకు దిగొచ్చింది.
పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు సూచనపూర్వకమైనవి మాత్రమే. వీటిపై జీఎస్టీ, టీసీఎస్, ఇతర పన్నులు, సుంకాలు అదనంగా ఉండవచ్చు.

# ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌కు రెండో విజయం



మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో ఇంగ్లండ్ వరుసగా రెండో విజయం సాధించింది. గ్రూప్–బిలో ఉన్న ఇంగ్లీష్ జట్టు తన మొదటి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ మహిళలను ఓడించగా.. రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఓడించింది. సోమవారం షార్జాలో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఇంగ్లండ్ చిత్తుచేసింది. గ్రూప్ దశలో మరో విజయం సాధిస్తే.. ఇంగ్లండ్ సెమీస్‌కు చేరుకుంటుంది.

అద్భుతంగా బౌలింగ్ చేసిన ఎకిల్‌స్టోన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా 6 వికెట్లకు 124 పరుగులే చేసింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ (42బీ 39 బంతుల్లో 3ఐ4) టాప్ స్కోరర్. బ్రిట్స్ (13), అనెకె బాష్ (18), మరిజేన్ కాప్ (26), అన్నరీ డెర్క్సెన్ (20) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు సోఫీఎకిల్‌స్టోన్ (2/15), సారా గ్లెన్ (1/18), చార్లీ డీన్ (1/25) వికెట్స్ పడగొట్టారు.ఛేదనలో ఇంగ్లండ్ 19.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. నాట్ సీవర్ (48 నాటౌట్‌బీ 36 బంతుల్లో 6ఐ4), డానీ వ్యాట్ (43బీ 43 బంతుల్లో 4ఐ4) రాణించారు. ఛేదన ఆఖరి ఓవర్‌కు సాగినా.. మ్యాచ్ ఇంగ్లీష్ జట్టు నియంత్రణలోనే ఉంది. ఇన్నింగ్స్ మధ్యలో సాధించాల్సిన రన్‌రేట్ పెరిగినా నాట్ సీవర్ జట్టును ఆదుకుంది. ఇప్పటికే రెండు విజయాలు అందుకున్న ఇంగ్లండ్.. మరో విజయం సాధిస్తే సెమీస్ బెర్త్ ఖరారు అవుతుంది. స్కాట్లాండ్, వెస్టిండీస్ జట్లతో ఇంగ్లండ్ తలపడాల్సి ఉంది.

# ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్.. అఘా సల్మాన్ అజేయ శతకం



మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ భారీ స్కోర్ చేసింది. అబ్దుల్లా షఫీక్ (102), షాన్ మసూద్ (151), అఘా సల్మాన్ (104 నాటౌట్) సెంచరీలతో కదం తొక్కడంతో ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులకు ఆలౌటైంది.సౌద్ షకీల్ (82) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకోగా.. సైమ్ అయూబ్ 4, బాబర్ ఆజమ్ 30, నసీం షా 33, మొమహ్మద్ రిజ్వాన్ 0, ఆమెర్ జమాల్ 7, షాహీన్ అఫ్రిది 26, అబ్రార్ అహ్మద్ 3 పరుగులు చేసి ఔటయ్యారు.ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ మూడు వికెట్లు పడగొట్టగా.. గస్ అట్కిన్సన్, బ్రైడన్ కార్స్ చెరో రెండు.. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్, జో రూట్ తలో వికెట్ పడగొట్టారు.రెండో రోజు మూడో సెషన్‌లో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆదిలోనే కెప్టెన్ ఓలీ పోప్ వికెట్‌ను కోల్పోయింది. పోప్ ఖాతా తెరవకుండానే నసీం షా బౌలింగ్‌లో ఆమెర్ జమాల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 1.3 ఓవర్ల అనంతరం ఇంగ్లండ్ స్కోర్ 7/1గా ఉంది. జాక్ క్రాలే (4), జో రూట్ (3) క్రీజ్‌లో ఉన్నారు.

# రిజ్వాన్ పేరిట అవమానకరమైన రికార్డు




ముల్తాన్ టెస్టులో పాకిస్థాన్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మహ్మద్ రిజ్వాన్‌కు చాలా ఘోరం జరిగింది.
ముల్తాన్‌లోని పటా పిచ్‌పై ఖాతా తెరవకుండానే ఈ ఆటగాడు ఔటయ్యాడు. రిజ్వాన్‌కు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జాక్ లీచ్ పెవిలియన్ దారి చూపించాడు. ఈ ఆటగాడు 12 బంతులు ఆడాడు. అతని బ్యాట్ నుంచి ఒక్క పరుగు కూడా రాలేదు. ముల్తాన్ టెస్టులో సున్నాతో అవుటైన తర్వాత, రిజ్వాన్ తన పేరిట ఒక అవమానకరమైన రికార్డును కూడా సృష్టించాడు. స్వదేశంలో 12 బంతులు ఆడి ఖాతా తెరవడంలో విఫలమైన పాకిస్థాన్ తొలి వికెట్ కీపర్–బ్యాట్స్‌మెన్ రిజ్వాన్ నిలిచాడు. పాకిస్థాన్ తరపున అత్యధిక బంతులు ఆడి ఖాతా తెరవని జాబితాలో వసీం బారీ అగ్రస్థానంలో ఉన్నాడు. 1973లో ఆస్ట్రేలియాపై 13 బంతుల్లో కూడా ఖాతా తెరవలేకపోయాడు. కమ్రాన్ అక్మల్ విదేశీ గడ్డపై రెండుసార్లు 13 బంతుల్లో డకౌట్ చేసిన రికార్డును కూడా సృష్టించాడు. అయితే పాకిస్తాన్‌లో 12 బంతులు ఆడిన తర్వాత డకౌట్ అయిన మొదటి వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిజ్వాన్. ఇంగ్లండ్‌పై మహ్మద్ రిజ్వాన్ సున్నాతో ఔట్ అయిన వెంటనే, అభిమానులు అతనిని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ముల్తాన్ పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉన్నందున అభిమానులు కూడా కోపంగా ఉన్నారు. అక్కడ నసీమ్ షా కూడా 33 పరుగులు చేసి బ్యాటింగ్ చేస్తున్నప్పుడు అతనికి ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మరోవైపు రిజ్వాన్ చాలా బ్యాడ్ షాట్ ఆడుతూ వికెట్ కోల్పోయాడు. జాక్ లీచ్ వేసిన బంతిని మిడ్ ఆఫ్ ఓవర్లో ఫోర్ కొట్టేందుకు రిజ్వాన్ ప్రయత్నించాడు. కానీ, బంతి నేరుగా క్రిస్ వోక్స్ చేతిలోకి వెళ్లింది. రిజ్వాన్ మాత్రమే కాదు, బాబర్ ఆజం కూడా ముల్తాన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆడలేదు. బాబర్ 30 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు మ. క్రిస్ వోక్స్ చేతిలో ఎల్‌బిడబ్ల్యుగా ఔటయ్యాడు. మరోవైపు సౌద్ షకీల్ 82 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ షాన్ మసూద్ అత్యధికంగా 151 పరుగులు చేశాడు. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ కూడా 102 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.

# గేమ్ ఛేంజర్ టీజర్ డేట్ ఛేంజ్




దసరాకు కాదు...దీపవాళికి అంటూ తమన్ పోస్ట్ రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.

# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్




మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలెట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.

# నీ ఇంటో మేమున్నాం

## చివరిసారైనా నిన్ను హత్తుకుని..



హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ పుట్టెడు దుఃఖంలో ఉంది. పెంపుడు శునకం చనిపోవడంతో ఆ బాధ నుంచి బయటపడలేకపోతోంది. పెట్ డాగ్‌తో ఆడుకున్న క్షణాలను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో ఎమోషనల్ అయింది.

'థియో.. ఈ వారమే నన్ను వదిలేసి వెళ్లిపోయింది. తన మరణవార్త నా గుండెను ముక్కలు చేసింది. చూడటానికి చిన్నగా ఉన్నా దానికి ఎంతో ఎనర్జీ ఉండేది.

తన ఇంట్లోనే మేమున్నాం.. మేము దాన్ని ఇంటి యజమాని అని పిలిచేవాళ్లం. ఎందుకంటే ఇది తనిల్లు.. తన ఇంట్లోనే మేము నివసిస్తున్నాం. అదొక సిల్లీ వాచ్‌డాగ్ కూడా! స్టూడియో బయట కూర్చోవడం దానికెంతో ఇష్టం. ప్రతి వేసవిలో దానికి హెయిర్ కట్ చేసేవాళ్లం. దానితో చివరిసారి ఉన్నప్పుడు గట్టిగా పట్టుకుని ప్రేమగా ముద్దుపెట్టుకోవాల్సింది. దానిపై ప్రేమ కురిపించిన అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

ఎంతో ప్రేమించా.. అలాగే అది లేదన్న నిజం తట్టుకోలేక డీలా పడిపోయిన నన్ను ఓదార్చి ధైర్యంచెప్పినవారికి కూడా థాంక్స్?. థియో.. గత కొన్నేళ్లుగా నీతో నేను ఎక్కువ టైం స్పెండ్ చేయలేకపోయాను. కానీ నువ్వు చాలా మంచి అబ్బాయివి. నిన్ను ఎంతో గాఢంగా ప్రేమించానో అర్థం చేసుకో.. నీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్‌కు థియోతో కలిసున్న ఫోటోలు జత చేసింది.

కాగా కళ్యాణి ప్రియదర్శన్ తెలుగులో హలో, చిత్రలహరి, రణరంగం వంటి చిత్రాల్లో కథానాయికగా నటించింది. ప్రస్తుతం తమిళ, మలయాళ భాషల్లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది.

# రజనీకాంత్ సూచనతో వేట్టయాన్..కథలో మార్పు




రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందనిపించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపోయాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకుడిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ  గుర్తుచేసుకున్నారు. తమిళనాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net